(సమగ్ర తెలుగు దినపత్రిక)

# ప్రజావేదిక

PRAJA VEDICA TELUGU DAILY




తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 3 సంచిక : 189 (కాంప్లిమెంటరీ కాపీ) ఎడిటర్:వెంకన్న 17-09 - 2025 పేజీలు : 6

Digital Edition



## విమోచనపై మాట మార్చిన నేతలు


తెలంగాణ చరిత్రపై వక్రభాష్యం

బిజెపి అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు

వార్త 2లో

## కృత్రిమ కాళ్ల అమరికకు

# ఆర్థిక సాయం



సిఎం రేవంత్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపిన యువకుడు

హైదరాబాద్

**కృత్రిమ కాళ్లను అమర్చుకునేందుకు ఆర్థిక సాయం అందించి, మళ్లీ నడవగలిగేలా చేసినందుకు సిఎంకు ఓ యువకుడు కృతజ్ఞతలు తెలిపారు. హనుమకొండ జిల్లా దామెర మండలం, పులకుర్తి గ్రామానికి చెందిన గుండేటి రాహుల్ తన కుటుంబ సభ్యులతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి ని కలిశారు. ప్రమాదంలో రెండు కాళ్లు కోల్పోయిన తనకు ప్రోత్సాహకం అందించి మళ్లీ నడిచేలా చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.**

నవంబర్ 2, 2024న రైలులో రాజస్థాన్ వెళ్తున్న రాహుల్‌ను కొందరు దుండగులు రైలు నుంచి కిందికి తోసేశారు. ఈ ఘటనలో రెండు కాళ్లు కోల్పోయిన రాహుల్‌కు సీఎం సహాయ నిధి ద్వారా చికిత్స అందించి, కృత్రిమ కాళ్లు అమర్చేందుకు ప్రభుత్వం సాయం చేసింది. అందుకు కృతజ్ఞతగా రాహుల్ తన కుటుంబంతో కలిసి వచ్చి మర్యాద పూర్వకంగా సీఎంను కలిశారు. తనను మళ్లీ నిలబెట్టినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కటుఉంబ సభ్యులుకూడా సిఎం సాయం పట్ల అభినందనలు తెలిపారు.



## బెట్టింగ్ యాప్స్ కేసు

సోనూసూద్ సహా ఇద్దరు క్రికెటర్లకు ఇడి సమన్లు

మనీలాండరింగ్ కేసులో నటుడు సోనూసూద్ సహా ఇద్దరు మాజీ క్రికెటర్లకు ఈడీ సమన్లు జారీ చేసింది. విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో సూచించింది.

వార్త 2లో

## జిఎస్టీ రేట్ల తగ్గింపు

# ప్రజలకు చేరాలి

- ధరల వివరాలను వ్యాపారులు డిస్‌ప్లే చేయాలి
- ట్రేడర్స్ అసోసియేషన్లకు భట్టి సూచన

జీఎస్టీ తగ్గించడం వల్ల కలిగే ప్రయోజనాలు ప్రజలందరికీ అందాలని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. వస్తువులు, సేవల పన్ను రేట్ల సవరణ తర్వాత డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీలో ట్రేడర్స్ అసోసియేషన్‌తో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో జీఎస్టీ పన్నుల తగ్గింపు, దాని ప్రయోజనాలు ప్రజలకు ఎలా చేరాలనే అంశాలపై ప్రధానంగా చర్చించారు.



వార్త 2లో



## రాజ్యాంగంపై బిజెపికి గౌరవం లేదు

### పాక్‌తో క్రికెట్ ఆడడంపై కెటిఆర్ విమర్శలు

హైదరాబాద్,

భారత రాజ్యాంగంపైన, సుప్రీంకోర్టుపైన బీజేపీకి ఏమాత్రం గౌరవం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. పహల్గాం మారణకాండకు కారణమైన పాకిస్తాన్‌తో క్రికెట్ ఆడటం బీజేపీ కపట దేశభక్తికి నిదర్శనమని మంగళవారం ఉదయం కేటీఆర్ ఓ ట్వీట్ చేశారు. వక్ఫ్ సవరణ చట్టంపై సుప్రీంకోర్టు మధ్యంతర ఉత్తర్వులను బీఆర్ఎస్ స్వాగతించడాన్ని బీజేపీ విమర్శిస్తోంది. బీజేపీది నకిలీ జాతీయవాదమని, తమది ఆచరణలో, ఆత్మలో నిజమైన జాతీయ వాదమని స్పష్టంచేశారు. కులం, మతం, వర్గం చూడకుండా ప్రతి భారతీయుడిని సమానంగా ఆదరించడమే తమ దృష్టిలో నిజమైన జాతీయవాదం అన్నారు. జాతీయవాదానికి, దురహంకార దేశభక్తికి మధ్య ఉన్న తేడాను తెలుసుకోవడమే అసలైన దేశభక్తి అని చెప్పారు. పహల్గాం దారుణ మారణకాండకు కారణమైన పాకిస్తాన్‌తో క్రికెట్ ఆడించిన బీజేపీకి బీఆర్ఎస్ దేశభక్తి గురించి ప్రశ్నించే నైతిక అర్హత లేదని విమర్శించారు. కోట్లాది భారతీయులను మోదీ ప్రభుత్వం దారుణంగా మోసం చేసిందని కేటీఆర్ ఎక్స్ వేదికగా ఆరోపించారు.

## ఇంకా 2 లక్షల టన్నుల

# యూరియా ఇవ్వండి

కేంద్రమంత్రి అనుప్రియా పటేల్‌కు తుమ్మల వినతి

న్యూఢిల్లీ,

ఈ ఖరీఫ్ సీజన్‌లో తెలంగాణకు ఇంకా 2లక్షల టన్నుల యూరియా ఇవ్వాలని కేంద్రమంత్రి అనుప్రియ పటేల్‌ను కోరామని తెలంగాణ వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. కేంద్రమంత్రులతో సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఎరువుల విషయంలో రైతులకు వచ్చిన ఇబ్బందులను కూడా ప్రస్తావించాం. అధికంగా దిగుమతులపై ఆధాం పడినందున ఇబ్బందులు వస్తున్నాయి. రైతులను కాపాడే విషయంలో కొన్ని చర్చలు జరిగాయి. 1968లో చేసిన విత్తన చట్టానికి మార్పులు చేయాల్సిన అవసరం ఉంది. వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో నూతన చట్టాన్ని ఆమోదించాలని కోరాం. దేశంలో ఏ రాష్ట్రంలో జరగని రైతు సంక్షేమ పథకాలు తెలంగాణలో అమలవుతున్నాయి. దేశంలో ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించేందుకు దిగుమతి సుంకాలు పెంచాలని కోరాం.కొత్తగూడెం విమానాశ్రయం గురించి కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడితో చర్చించాం. వరంగల్, ఆదిలాబాద్ విమానాశ్రయాల నిర్మాణానికి సంబంధంచి భూ సేకరణ పూర్తయిందని తెలిపాం. కేంద్ర ఉక్కుశాఖమంత్రి కుమారస్వామిని కలిసి బయ్యారం స్టీల్ విషయంలో రాష్ట్రానికి న్యాయం చేయాలని కోరామని తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.






## విద్యుత్ శాఖ ఏడీఈ అంబేద్కర్ ఇంట్లో ఏసీబీ సోదాలు

వార్త 2లో

## సాగుచేసుకుంటున్న రైతులకే పట్టాలు

మానవీయ కోణంలో నిర్ణయం తీసుకోవాలి

సాగర్ నియోజకవర్గ భూ సమస్యలపై సమీక్ష

రెవెన్యూ, అటవీ అధికారులకు మంత్రి పొంగులేటి సూచన

2 లో..



## మెట్రో సెక్యూరిటి గార్డులుగా

# ట్రాన్స్‌జెండర్లు

### 20మందికి నియామక పత్రాలు అందచేత

హైదరాబాద్ మెట్రో లో 20 మంది ట్రాన్స్‌జెండర్లను తెలంగాణ ప్రభుత్వం సెక్యూరిటీ గార్డులుగా నియమించింది.. ఈ క్రమంలో మెట్రో రైల్ లిమిటెడ్ సెక్యూరిటీ-గార్డులుగా నియమిస్తూ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నియామక పత్రాలు అందజేశారు.

2 లో..



# బెట్టింగ్ యాప్స్ కేసు

### సోనూసూద్ సహా ఇద్దరు క్రికెటర్లకు ఇడి సమన్లు

**న్యూఢిల్లీ,**

మనీలాండరింగ్ కేసులో నటుడు సోనూసూద్ సహా ఇద్దరు మాజీ క్రికెటర్లకు ఈడీ సమన్లు జారీ చేసింది. ఈనెల 22న మాజీ క్రికెటర్ రాబిన్ ఉతప్ప, 23న యువరాజ్ సింగ్, 24న సోనూసూద్ విచారణకు హాజరుకావాలని నోటీసుల్లో సూచించింది. నిషేధిత ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ లావాదేవీల్లో మనీలాండరింగ్‌కు సంబంధించి ఈడీ ఉతప్పను ప్రశ్నించనుంది. ఈ కేసులో ఇప్పటివరకు ముగ్గురు మాజీ క్రికెటర్లకు సమన్లు అందాయి. మాజీ క్రికెటర్లు సురేశ్ రైనా, శిఖర్ ధావన్‌లను ఇటీవలే ఈడీ ప్రశ్నించింది. ఇదే కేసులో టీఎంసీ మాజీ ఎంపీ, నటి మిమి చక్రవర్తిని ఈడీ సోమవారం విచారించి ఆమె వాగ్మూలం నమోదు చేసింది. బెంగాలీ నటుడు అంకుశ్ హజ్రా మంగళవారం ఈడీ ఎదుట హాజరయ్యారు. నటి ఊర్వశీ రౌతేలా కూడా బెట్టింగ్ యాప్‌నకు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. ఆమెకు కూడా నోటీసులు వెళ్లాయి. అక్రమ బెట్టింగ్ యాప్‌లు అనేకమందిని లూటీ- చేసినట్లు- దర్యాప్తు సంస్థ విచారణలో తేలింది. పెట్టుబడిదారులు రూ.కోట్లు- దండుకొని పన్నులు ఎగవేసినట్లు- వెల్లడైంది. వెబ్‌సైట్ ప్రకారం గత 18 ఏళ్లుగా ఈ కంపెనీ బెట్టింగ్ కార్యకలాపాలు నిర్వహిస్తోంది. స్పోర్ట్స్ ఈవెంట్లపై పందెం కాస్తే ఎక్కువ మొత్తం గెలుచుకోవచ్చని ఆశ చూపిస్తోంది. 70 భాషల్లో ఈ యాప్ ఉండటం గమనార్హం.

# ఎమ్మెల్సీ జయమంగళ రాజీనామా కేసు

### మండలి ఛైర్మన్‌కు హైకోర్టు షాక్

### ఖర్చుల కింద పదివేలు జమ చేయాలని ఆదేశాం

**అమరావతి**

ఎమ్మెల్సీ జయమంగళ వెంకట రమణ రాజీనామా ఆమోదించాలంటూ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ నేపథ్యంలో శాసన మండలి ఛైర్మన్ తరఫు న్యాయవాదికి మంగళవారం ఏపీ హైకోర్టు షాక్ ఇచ్చింది. పిటిషన్‌కు కౌంటర్ దాఖలు చేసేందుకు సమయం ఇవ్వాలంటే అందుకు ఖర్చుల కింద రూ.10వేలు చెల్లించాలంటూ సదరు న్యాయవాదిని ఈ కేసు విచారిస్తున్న జస్టిస్ రామకృష్ణ ప్రసాద్ ఆదేశించారు. బుధవారం సాయంత్రం 5 గంటల లోపు లీగల్ సర్వీస్ అథారిటీకి ఈ నగదు చెల్లింపులు జరగాలంటూ శాసన మండలి ఛైర్మన్ తరఫు న్యాయవాదికి స్పష్టం చేశారు. జయమంగళవెంకట రమణ..తొలుత టీడీపీ తరఫున ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. అయితే 2019 ఎన్నికల్లో వైసీపీ అధికారంలోకి వచ్చింది. దీంతో ఆయన ఆ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆ కొద్ది నెలలకు ఆయనకు ఎమ్మెల్సీ పదవి కేటాయించి.. శాసన మండలికి పంపారు. అనంతరం తనకు విలువ ఇవ్వడం లేదంటూ 2024, నవంబర్‌లో తన ఎమ్మెల్సీ పదవితోపాటు- వైసీపీకి ఆయన రాజీనామా చేశారు. ఆ లేఖను శాసన మండలి ఛైర్మన్ కె. మోషేజ్ రాజుకు స్వయంగా అందజేశారు. కానీ ఆ లేఖను ఛైర్మన్ ఆమోదించ లేదు. ఈ నేపథ్యంలో తన రాజీమానా లేఖను ఆమోదించేలా శాసన మండలి ఛైర్మన్‌ను ఆదేశించాలంటూ జయమంగళ వెంకట రమణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో తమకు కొంత సమయం ఇవ్వాలంటూ శాసన మండలి ఛైర్మన్ తరఫు న్యాయవాది కోర్టుకు కోరారు. ఇప్పటికే చాలా సమయం ఇచ్చామని.. మరింత సమయం అంటే ఎలా అంటూ జస్టిస్ రామకృష్ణ ప్రసాద్ తీవ్ర అసహనం వ్యక్తంచేశారు. మరింత సమయం అంటే.. ఖర్చుల కింద రూ. 10 వేలు చెల్లించాలంటూ సదరు న్యాయమూర్తిని ఆదేశించారు. ఈ కేసు తదుపరి విచారణను శుక్రవారానికి వాయిదా వేశారు.

# విద్యుత్ శాఖ ఏడీఈ అంబేద్కర్ ఇంట్లో ఏసీబీ సోదాలు

### భారీగా ఆస్తులను గుర్తించిన అధికారులు

**హైదరాబాద్,**

విద్యుత్ శాఖ ఏడీఈ అంబేద్కర్ ఇంట్లో ఏసీబీ అధికారుల సోదాలు చేపట్టారు. మణికొండలోని నివాసంతోపాటు ఆయన కుటుంబ సభ్యులు, బంధుల ఇండ్లలోనూ సోదాలు చేస్తున్నారు. ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నాయనే ఆరోపణ నేపథ్యంలో విద్యుత్ శాఖ ఏడీఈ అంబేద్కర్ ఇంట్లో ఏసీబీ అధికారులు చేపట్టిన సోదాలు కొనసాగాయి. ఏడీఈ బంధువులు, కుటుంబ సభ్యుల ఇళ్లలో అధికారులు మొత్తం 15 బృందాలుగా విడిపోయి గచ్చిబౌలి , మాదాపూర్ , హైదరాబాద్, రంగారెడ్డి, మెదక్, నల్గొండ జిల్లాల్లో పలుచోట్ల సోదాలు చేపట్టారు. ఈ క్రమంలో తనిఖీల్లో భాగంగా భారీ ఆస్తులు బయట పడుతున్నాయి. గచ్చిబౌలిలో ఖరీదైన భవనం గుర్తించినట్లుగా ఏసీబీ డీఎస్పీ ఆనంద్ వెల్లడించారు. అదేవిధంగా సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్‌లో 10 ఎకరాల వ్యవసాయ భూమిని అంబేద్కర్ కొనుగోలు చేశారని పేర్కొన్నారు. అక్కడే మరో వెయ్యి గజాల్లో వ్యవసాయ క్షేత్రం కూడా ఉన్నట్లుగా గుర్తించామని అన్నారు. విద్యుత్ శాఖ ఏడీఈ అంబేద్కర్ ఆస్తులపై సోదాలు ముగిశాక మరిన్ని వివరాలు వెల్లడిస్తాం ఏసీబీ డీఎస్పీ ఆనంద్ తెలిపారు.

# జీఎస్టీ రేట్ల తగ్గింపు ప్రజలకు చేరాలి

### ధరల వివరాలను వ్యాపారులు డిస్‌ప్లే చేయాలి

### ట్రేడర్స్ అసోసియేషన్లకు భట్టి సూచన

**హైదరాబాద్,**

జీఎస్టీ తగ్గించడం వల్ల కలిగే ప్రయోజనాలు ప్రజలందరికీ అందాలని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. వస్తువులు, సేవల పన్ను రేట్ల సవరణ తర్వాత డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీలో ట్రేడర్స్ అసోసియేషన్‌తో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో జీఎస్టీ పన్నుల తగ్గింపు, దాని ప్రయోజనాలు ప్రజలకు ఎలా చేరాలనే అంశాలపై ప్రధానంగా చర్చించారు. ఈ సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. విధానపరమైన నిర్ణయాలు ఎన్ని తీసుకున్నా.. వాటి ప్రయోజనాలు సామాన్య ప్రజలకు అందాలని ఆయన అన్నారు. జీఎస్టీ తగ్గింపు వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఐదు వేల కోట్ల రూపాయల నష్టం వాటిల్లుతున్నప్పటికీ, ఈ నిర్ణయం ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉండాలనే ఉద్దేశంతోనే తీసుకున్నామని తెలిపారు. మధ్యతరగతి ప్రజలు, రైతులకు ఉపయోగపడే వస్తువులు అందుబాటులో ఉండాలని ప్రభుత్వం భావిస్తోందని ఆయన పేర్కొన్నారు. జీఎస్టీ తగ్గించిన వస్తువుల ధరల వివరాలను వ్యాపారులు తప్పనిసరిగా డిస్‌ప్లే చేయాలని డిప్యూటీ సీఎం సూచించారు. షోరూమ్‌ల ముందు కచ్చితంగా రేట్ల ధర పట్టికలు పెట్టాలని.. అప్పుడే, ప్రజలకు ప్రభుత్వ నిర్ణయంపై అవగాహన వస్తుందని ఆయన కోరారు. అలాగే, రాష్ట్ర ప్రభుత్వం ఏ అంశంపైన అయినా చర్చించడానికి సిద్ధంగా ఉందని భట్టి విక్రమార్క తెలిపారు. వ్యాపారస్తులకు ఏవైనా ఇబ్బందులు ఎదురైతే, వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని, తక్షణమే స్పందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ప్రభుత్వంతో వ్యాపారులు కలిసి పనిచేసి జీఎస్టీ సవరణ ప్రయోజనాలను ప్రజలకు చేర్చాలని ఆయన కోరారు.



# విమోచనపై మాటమార్చిన నేతలు

### తెలంగాణ చరిత్రపై వక్రభాష్యం

### బిజెపి అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు

**హైదరాబాద్,**

సెప్టెంబర్ 17ను విమోచన దినంగా జరుపుకోవడం తెలంగాణ సాయుధ పోరాటాన్ని గౌరవించడమేనని మాజీ ఎమ్మెల్సీ, బిజెపి అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు అన్నారు. బిఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ కూడా దీనిని విస్మరించిందని అన్నారు. వీరికి కూడా మజ్లిస్ భయం పట్టుకుందన్నారు. ఇంతకన్నా దౌర్భాగ్యం మరోటి లేదనిసంతుష్టీకరణ చర్యలు తారస్థాయికి చేరుకున్నా యనడానికి కూడా ఇదో నిదర్శనమని అన్నారు. ఉమ్మడి ఎపిలో పాలకుల తీరులోనే కెసిఆర్ వ్యవహరించారు. ఇప్పుడు సిఎం రేవంత్ రెడ్డి అలాగే వ్యవహరిస్తున్నారు తప్ప తెలంగాణ వ్యక్తిలాగా వ్యవహరించడంలేదన్నారు. తెలంగాణ విమోచన దినాన్ని మరచిపోయి మాట్లాడుతున్న వారు గతంలో ఏం మాట్లాడారో గుర్తుకు తెచ్చుకుంటే మంచిదని రామచంద్రరావు అన్నారు. గతంలో తెలంగాణ ఉద్యమ సమయంలో విమోచనోత్సవాలను జరపాలని డిమాండ్ చేసిన వారు, అధికారంలోకి రాగానే మాట మార్చడం తెలంగాణ ప్రజలను అవమానించడం తప్ప మరోటి కాదని అన్నారు. ప్రభుత్వం అధికారికంగా నిర్వహించే వరకు ఉద్యమాలు చేపట్టామని అన్నారు. చివరకు కేంద్రం ముందుకు రావడంతో విధిలేకనే ఉత్సవాల నిర్వహణకు ముందుకు వచ్చారని అన్నారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన తెలంగాణ అమరవీరుల త్యాగాలు వృథా అవుతున్నాయని, వాటి గురించి నేటి తరానికి తెలియాల్సిన అవసరముందని చెప్పారు. అమరుల జీవిత చరిత్రను పాఠ్యాంశాలుగా చేసి నేటి యువతకు తెలియ జెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని చెప్పారు. అధికారంలోకి రాగానే విమోచనా దినాన్ని అధికారికంగా నిర్వహిస్తామన్న సీఎం కేసీఆర్ మజ్లిస్ పార్టీకి భయపడి మాట మార్చారని ఆరోపించారు. ఇప్పుడు కాంగ్రెస ఆయన దారిలోనే నడుస్తోందని,. ఇలాంటి చర్యలను బీజేపీ చూస్తూ ఊరుకోదన్నారు. ప్రజలను చెట్టుకు కట్టేసి కాల్చడం, మహిళలపై అత్యాచారాలు చేసి బంగారాన్ని, ధనం, ధాన్యాన్ని లూటీ చేయడం వంటి ఘటనలు, రజాకార్ల ఆకృత్యాల గురించి నేటి తరానికి తెలియాల్సి ఉందన్నారు. నిర్మల్‌లో ఆ ప్రాంతంలో నిజాం రాక్షస పాలనకు అడుగడుగునా అడ్డుపడుతున్న రాంజీ గోండు, ఆయన అనుచరులు వెయ్యిమందిని మర్రి చెట్టుకు ఉరితీసిన నిజాం దుర్మార్గాల గురించి కూడా తెలంగాణ విద్యార్థులకు తెలవాల్సిన అవసరం ఉందన్నారు. అందుకే నాటి హైదరాబాద్ సంస్థానంలోని ప్రాంతాల్లో నిర్వహించే కార్యక్రమాల ద్వారా చరిత్రను తెలియచేయాల్సి ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయి పది సంవత్సరాలు గడిచినా విమోచన దినోత్సవాన్ని అధికారికంగా జరుపుకునేందుకు ఇష్టపడటం లేదు. ఇతర రాజకీయ పార్టీలు కూడా విమోచన దినాన్ని జరుపుకునే విషయంలో అర్థంలేని ప్రకటనలు చేస్తున్నాయి. నిజాంకు వ్యతిరేకంగా చాలా మంది ముస్లింలు కూడా పోరాడారని అన్నారు. నిజాంకు కంటిమీద కునుకులేకుండా చేసిన షోయబుల్లాఖాన్‌ను రజాకార్లే క్రూరాతిక్రూరంగా చంపించిన సంగతిని మనం గుర్తుచేసుకోవాలన్నారు.. విమోచన దినోత్సవాన్ని జరుపుకోవడం ద్వారా కుల, మతాలకు అతీతంగా నిజాం, రజాకార్లపై పోరాటం చేసిన వీరులందరినీ స్మరించుకోవాల్సిన అవసరం ఉందని రామచంద్రరావు అన్నారు. వీరందరి కృషి కారణంగానే తెలంగాణ, భారతదేశంలో విలీనమైంది. మన గడ్డమీద త్రివర్ణపతాకం ఎగిరింది. మనకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు లభించాయన్నారు. ఇప్పటికైనా బానిసత్వపు ఆలోచనలను విడనాడి మన వాస్తవ చరిత్రను ప్రజలకు చేరవేసే లక్ష్యంతో ముందుకు కదలాలని అన్నారు.

# మెట్రో సెక్యూరిటీ గార్డులుగా ట్రాన్స్‌జెండర్లు

### 20మందికి నియామక పత్రాలు అందచేత

**హైదరాబాద్**

హైదరాబాద్ మెట్రో లో 20 మంది ట్రాన్స్‌జెండర్లను







తెలంగాణ ప్రభుత్వం సెక్యూరిటీ గార్డులుగా నియమించింది.. ఈ క్రమంలో మెట్రో రైల్ లిమిటెడ్ సెక్యూరిటీ- గార్డులుగా నియమిస్తూ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నియామక పత్రాలు అందజేశారు. సెక్యూరిటీ- గార్డు నియామకాల కోసం దాదాపు 300 నుంచి 400 మంది దరఖాస్తు చేసుకోగా, నైపుణ్యం కలిగిన వారిని ఎంపిక చేసింది రేవంత్‌రెడ్డి ప్రభుత్వం. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మీడియాతో మాట్లాడారు. ట్రాన్స్‌జెండర్ల అభ్యున్నతికి, వారు ఆత్మగౌరవంతో జీవించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంకల్పించారని.. ఈ నేపథ్యంలోనే వీరిని నియమించారని పేర్కొన్నారు. ట్రాన్స్‌జెండర్లు సమాజంలో గౌరవంగా బతకాలనే ఉద్దేశంతో ఈ అవకాశం కల్పించామని ఉద్ఘాటించారు. వారు కష్టపడి పనిచేయాలని సూచించారు. ఇతర ట్రాన్స్‌జెండర్లకు కూడా ఆదర్శంగా నిలవాలని చెప్పుకొచ్చారు. వీరు ఈ సమాజానికి ఏ మాత్రం తక్కువ కాదని నిరూపించుకోవాలని తెలిపారు. ట్రాన్స్‌జెండర్‌లకు ఇచ్చిన హామీలను సీఎం రేవంత్‌రెడ్డి కచ్చితంగా అమలు చేస్తారని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు.

# రెండు నెలల్లో ఆన్‌లైన్‌లో వంద శాతం ఫైళ్లు

**అమరావతి**

రెండు నెలల్లో వంద శాతం ఫైళ్లు ఆన్‌లైన్‌లో ఉండాల్సిందేనని సిఎం చంద్రబాబు స్పష్టం చేశారు. మ్యానిపులేషన్ లేకుండా ఫోరెన్సిక్ ఆడిటింగ్ లాంటివి కూడా తెస్తామన్నారు. :డేటా లేక్, ఆర్టీజీఎస్ లెన్స్, అవేర్ 2.0 అంశాలపై రెండోరోజు కలెక్టర్ల సదస్సులో చంద్రబాబు సమీక్షించారు. ఎన్నిసార్లు చెబుతున్నా రెవెన్యూశాఖ సంతృప్త స్థాయిలో సేవలు అందించట్లేదని సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. కలెక్టర్లు చూసే దస్త్రాల క్వాలిటీ- ఎంత ఉందో కూడా తనిఖీ చేస్తామన్నారు. నెక్స్ట్ జెన్ టెక్నాలజీ వైపు మనం ముందడుగు వేయాలని ఈ సందర్భంగా కలెక్టర్లకు చంద్రబాబు సూచించారు. ఆర్టీజీ జిల్లా కేంద్రాలు అక్టోబర్ చివరి నాటికి సిద్ధమవుతాయని చెప్పారు. ఇకపోతే రాష్ట్రంలో జనవరి నుంచి వ్యర్థం అనేది ఎక్కడా కనిపించకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. స్వచ్ఛభారత్ కోసం ఏ జిల్లాలో పైలట్ ప్రాజెక్టు చేపట్టినా..అది రాష్ట్రమంతా వర్తింపజేయాలని సూచించారు. రాష్ట్రంలో స్వచ్ఛాంధ్రప్రదేశ్‌ను ఉద్యమంగా చేపట్టనున్నట్లు తెలిపారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్ కింద ఘన వ్యర్థాల షెడ్ల నిర్మాణానికి కేంద్రానికి లేఖ రాయాలని నిర్ణయించారు. కలెక్టర్ల సదస్సులో స్వచ్ఛాంధ్ర, అటవీ, మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖలపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. గిరిజన, వెనుకబడిన ప్రాంతాల్లో వెదురుతో చేసే ఉత్పత్తుల కోసం ఓ కార్యక్రమాన్ని రూపొందించాలని కోరారు. వెదురు ఉత్పత్తులు చేసేవారికి వెదురును సరఫరా చేసేలా చూడాలని కలెక్టర్లకు సూచించారు. చేతివృత్తులు, కులవృత్తులు దెబ్బతినకుండా కాపాడాలన్నారు. సీసీ రోడ్ల నిర్మాణం సమయంలో కాలువల కోసం మళ్లీ తవ్వకుండా పైపులైన్లు పెట్టేలా ఎస్‌ఓపీ చేయాలన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో అర్బన్ సౌకర్యాలతో మోడల్ పంచాయతీలను తీర్చిదిద్దాలని ఆదేశించారు. స్వచ్ఛత అంటే.. శుభ్రత ఒక్కటే కాదు, ప్రజల ఆలోచన కూడా మారాలన్నారు. సెప్టెంబరు 17 నుంచి అక్టోబరు 2 తేదీ వరకు స్వచ్ఛతాహీ సేవ చేపట్టాలని తెలిపారు. సర్క్యులర్ ఎకానమీ పాలసీలు జరగాలన్నారు.

# సాగుచేసుకుంటున్న రైతులకే పట్టాలు

### మానవీయ కోణంలో నిర్ణయం తీసుకోవాలి

### సాగర్ నియోజకవర్గ భూ సమస్యలపై సమీక్ష

### రెవెన్యూ, అటవీ అధికారులకు మంత్రి పొంగులేటి సూచన

**హైదరాబాద్,**

పేద ప్రజలు దశాబ్దాల కాలంగా సాగు చేసుకుంటున్న భూములపై వారికి హక్కులు కల్పించే విషయంలో మానవీయ కోణంలో ఆలోచన చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులకు సూచించారు. డాక్టర్ బి. ఆర్, అంబేద్కర్ సచివాలయంలో మంగళవారంనాడు నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గంలో భూ సమస్యలపై అటవీ శాఖ మంత్రి వర్యులు శ్రీమతి కొండా సురేఖతో కలిసి మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి కె. జానా రెడ్డి, నాగార్జున సాగర్ శాసన సభ్యులు కె. జయవీర్ రెడ్డి, దేవరకొండ శాసనసభ్యులు బాలూ నాయిక్, రెవెన్యూ శాఖ సెక్రటరీ డి ఎస్.లోకేష్ కుమార్, పిసిసిఎఫ్ డాక్టర్ సి. సువర్ణ, నల్గొండ కలెక్టర్ ఐలా త్రిపాఠి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చిన్నచిన్న సమస్యలను సాకుగా చూపించి సమస్యలను జటిలం చేయవద్దని అటవీశాఖ అధికారులకు సూచించారు. నాగార్జున సాగర్ నియోజకవర్గంలో 40-50 సంవత్సరాల నుంచి సాగు చేసుకుంటున్న భూములపై గిరిజనులకు హక్కులు కల్పించడానికి తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని అయితే వివిధ నిబంధనలు చూపుతూ ఆ భూములు అటవీశాఖకు చెందినవని అటవీ అధికారులు కొర్రీ వేస్తున్నారని అన్నారు. ఈ అంశంపై రెవెన్యూ , ఫారెస్ట్ విభాగాలు సమన్వయంతో పనిచేసి వీలైనంత త్వరగా పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భూభారతి పైలట్ ప్రాజెక్ట్ లో భాగంగా నాగార్జున సాగర్ అసెంబ్లీ నియోజకవర్గంలోని తిరుమలగిరి మండలాన్ని ఎంపిక చేసి ప్రయోగాత్మకంగా సర్వే నిర్వహించడం జరిగిందని ఈ పైలట్ ప్రాజెక్ట్ కోసం 235 సర్వే నెంబర్లను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. మొత్తం 23వేల ఎకరాలో సర్వే నిర్వహించగా అందులో 12వేల ఎకరాలు ప్రభుత్వ భూమిగా గుర్తించడం జరిగిందని తెలిపారు. ఇందులో 8వేల ఎకరాలు సాగుకు అనుకూలంగా ఉన్నాయని తెలిపారు. వీటిలో 4 వేల ఎకరాలు పాసుపుస్తకాలతో సాగులో ఉన్నాయని వివరించారు. మిగిలిన 4037 ఎకరాలకు సంబంధించి కొత్త పాసు పుస్తకాలు ఇవ్వవలసి ఉందన్నారు. అంతేగాక ఈ సర్వేలో 2936 ఎకరాలకు సంబంధించి 3069 మంది వద్ద బోగస్ పాసు పుస్తకాలు ఉన్నట్లు- గుర్తించి వారి పాసు పుస్తకాలను రద్దుచేశామని తెలిపారు. వీరికి రైతు భరోసా, రైతు భీమా తదితరాలను రద్దు చేశామన్నారు. సర్వేలో భాగంగా 7వేల ఎకరాలు అటవీ భూమిని గుర్తించామని, ఈ భూములకు సంబంధించిన వివాదాలను వీలైనంత త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు.



## అనురాగ్ లో కంటి వైద్య శిబిరం



అనంతగిరి సెప్టెంబర్ 17 ప్రజావేదిక ప్రతినిధి :

కోదాడలో అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కంటి వైద్య శివరాన్ని మంగళవారం నిర్వహించారు ఖమ్మం శరత్ యక్సి విజన్ సూపర్ స్పెషాలిటీ వైద్యశాల డాక్టర్ శ్రీకాంత్ మరియు దేవేందర్ పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానంగా చూపు విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు వయసుకు తగిన విధంగా కండ్ల విషయంలో మంచి పోషక విలువలున్న పదార్థాలను సేవించాలన్నారు ఎప్పటికప్పుడు వైద్యులను సంప్రదించి తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు జన్యపరంగా వారసత్యంగా వచ్చే కంటి సమస్యల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు ఈ వైద్య శిబిరాన్ని సుమారుగా 380 మంది విద్యార్థిని విద్యార్థులు సిబ్బంది సద్వినియోగం చేసుకున్నారు ఈ కార్యక్రమంలో సాంకేతిక సహాయకులు విక్రమ్ వెన్నెల ప్రశాంత్ పాషా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టీ సురేష్ కుమార్ యాజమాన్య ప్రతినిధులు కె జైపాల్ రెడ్డి కే పాండు రంగ ప్రసాద్ భూపతి రావు వివిధ విభాగాల అధిపతులు బోధనవేతర సిబ్బందులు విద్యార్థిని విద్యార్థులు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల స్తూపం వద్ద ఘనంగా నివాళి



కోదాడలో సురవరం సుధాకర్ రెడ్డి
సంస్మరణ సభకు తరలి వెళ్లిన నాయకులు

అనంతగిరి సెప్టెంబర్ 17 ప్రజావేదిక ప్రతినిధి :

తెలంగాణ విమోచన దినోత్సవం వారోత్సవాలలో భాగంగా మంగళవారం అనంతగిరి మండలంలోని గ్రామాలలో సిపిఐ పార్టీ జెండాను ఎగురవేశారు. మండల కేంద్రం, శాంతినగర్ గ్రామంలో సిపిఐ పార్టీ కార్యవర్గ సభ్యులు బద్ధం కృష్ణారెడ్డి పార్టీ జెండాను ఎగరవేసి మాట్లాడారు...1947 లో భారత దేశానికి స్వాతంత్రం వచ్చినా కూడా హైదరాబాద్ సంస్థానం మాత్రం నిజం సర్కారు చేతుల్లో బందీ అయి ఉందని, హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేయడానికి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటమే ఏకైక మార్గమని కమ్యూనిస్టులు పోరాటాలు సాగించారన్నారు. వారి ఆశయ సాధనకై కృషి చేస్తామన్నారు. అనంతరం కోదాడ పట్టణంలోని మేళచెరువు కాశీనాథ్ ఫంక్షన్ హాల్ లో సిపిఐ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంటు సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి సంస్కరణ సభకు కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలోమండల కార్యదర్శి రవి , వివిధ గ్రామ శాఖల కార్యదర్శిలు, గ్రామంలోని ప్రజలు పాల్గొన్నారు..

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి డి.ఐ.ఈ.ఓ. కె. రవి బాబు




కూసుమంచి సెప్టెంబర్ 16 ప్రజా వేదిక బ్యూరో :

ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఖమ్మం జిల్లా డి.ఐ.ఈ.ఓ. కె. రవి బాబు ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా ప్రిన్సిపాల్ బి. వీరభద్రరావు,ని విద్యార్థుల హాజరు శాతం గురించి ఆరా తీశారు. అదేవిధంగా కళాశాలకు సంబంధించిన అన్ని రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులకు కాలేజీ యూనిఫార్మ్‌లను అందజేశారు. విద్యార్థులను ఉద్దేశించి మీరు ఉన్నత లక్ష్యాలు పెట్టుకుని కృషి చేయాలని, భవిష్యత్తులో గొప్ప స్థాయికి చేరుకోవాలని ప్రోత్సహించారు. అధ్యాపకులకు కూడా విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు కొన్ని సూచనలు చేశారు. ఈ సమావేశంలో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది అందరూ పాల్గొన్నారు.

## ఇంటూరి భద్రమ్మ పార్థివదేహానికి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యేలు కందాళ, సండ్ర, తాతామధు..







కూసుమంచి సెప్టెంబర్ 16 ప్రజా వేదిక బ్యూరో

కూసుమంచి డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్, తల్లి భద్రమ్మ గుండెపోటుతో మరణించిన. విషయం తెలుసుకొని హైదరాబాద్ నుంచి హుటాహుటిన బయలుదేరి వారి పార్థివ దేహాన్ని సందర్శించి వారి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని ఇచ్చిన మాజీ ఎమ్మెల్యేలు కందాళ ఉపేందర్ రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ తాతా మధుసూదన్,మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య, మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, ఖమ్మం రూరల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, నేలకొండపల్లి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఉన్నం బ్రహ్మయ్య, డిసిఎంఎస్ డైరెక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, పాల్గొన్నారు ,

ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ముఖ్య నాయకులు కూసుమంచి మండల నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## పుట్టిన ప్రతీ బిడ్డకు పోషక ఆహారం అందించాలి.





### -ఏసీడీపీవో రత్నకుమారి

నేలకొండపల్లి సెప్టెంబర్ 16 ప్రజావేదిక బ్యూరో

పుట్టిన ప్రతీ బిడ్డ కు పోషక ఆహారం ను అందించాలని ఏసీడీపీవో జె.రత్నకుమారి సూచించారు. మండలం లోని రాజేశ్వరపురం రైతు వేదిక లో కూసుమంచి, నేలకొండపల్లి మండలాలకు చెందిన అంగన్వాడీ టీచర్ల కు మూడు రోజుల పాటు శిక్షణ శిభిరం ను నిర్వహించారు. మంగళవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడారు...పుట్టిన బిడ్డ కు మంచి పోషక ఆహారం చాలా అవసరం అన్నారు. బాల్య దశలోనే బిడ్డకు సరైన ఆహారం, విద్యా అభివృద్ధి అవకాశాలు కల్పించాలని సూచించారు. ప్రతీ బిడ్డ సమగ్రంగా ఎదగాలంటే మన వంతు కృషి చాలా అవసరమని పేర్కోన్నారు. అంగన్వాడీ కేంద్రాల లో అందించే పథకాల గురించి ప్రతీ ఒక్కరికి వివరించాలని సూచించారు. కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్ కె.రమాదేవి, వై.సువర్చల, పి.నాగమణి, కె.పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలను ప్రోత్సాహిస్తున్న ప్రభుత్వం



నేలకొండపల్లి సెప్టెంబర్ 16 ప్రజావేదిక బ్యూరో :


క్రీడలను తెలంగాణ ప్రభుత్వం ప్రోత్సాహిస్తుందని కాంగ్రెస్ మండల నాయకులు గుండా బ్రహ్మం పేర్కోన్నారు. మండల కేంద్రంలోని గౌతమి పాఠశాల విద్యార్థులకు దసరా సందర్భంగా విద్యార్థులకు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అందించిన క్రీడా కిట్స్ ను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో రాణించాలని సూచించారు. విద్యార్థుల ప్రతిభ ను వెలికితీసేందుకు అవసరమైన పోటీలకు మంత్రి శ్రీనివాసరెడ్డి సహకరిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం తో పాటు ట్రస్టు ద్వారా క్రీడలను ప్రోత్సాహిస్తున్నారని అన్నారు. గ్రామీణ స్థాయి నుంచి ' జాతీయ స్థాయి వరకు క్రీడాకారులుగా ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులు మంత్రి కి రుణపడి ఉన్నట్లు వారు తెలిపారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు వెంకన్న, కొండబాల రాంబాబు, అనంతు సత్యనారాయణ, కైలాసపు వెంకటేశ్వర్లు, మోర మల్లయ్య, బండి కరుణాకర్, వెంకటేష్, చంద్రగానీ విజయ్, గౌతమి పాఠశాల ప్రిన్సిపాల్ కనపర్తి నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు చక్రి. శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

(సమగ్ర తెలుగు దినపత్రిక) ప్రజావేదిక PRAJA VEDICA TELUGU DAILY
బుధవారం
17 సెప్టెంబర్ 2025

# పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందిస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కూలీలు

**నేలకొండపల్లి సెప్టెంబర్ 16 ప్రజావేదిక బ్యూరో :**

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు ప్రభుత్వం చెల్లించాల్సిన ఏప్రిల్, మే, జూన్ నెలల పెండింగ్ బిల్లులను తక్షణమే చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి పెదపాక మల్లేశ్వరరావు డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని భైరవునిపల్లి గ్రామంలో ఉపాధి కూలీలు, వ్యవసాయ కార్మికులు, గ్రామస్తులు ఎదుర్కొంటున్న సమస్యలపై సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యదర్శికి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు నెలలుగా ఉపాధి హామీ బిల్లులు పెండింగ్లో ఉండడంతో వ్యవసాయ కూలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలలో భాగంగా వ్యవసాయ కార్మికులకు ఇచ్చిన ఏడాదికి 12 వేల రూపాయల ఆర్థిక సాయం, మహిళలకు 2500 రూపాయల పంపిణీ వంటి హామీని తక్షణమే అమలు చేయాలని కోరారు. గ్రామంలో పారిశుధ్య లోపంతో ప్రజలు సీజనల్ వ్యాధులకు గురై అవస్థలు పడుతున్నారన్నారు. వర్షాలకు సైడ్ డ్రైన్లలో చెత్తాచెదారం పేరుకుపోయి కంపు కొడుతూ ఈగలు దోమలకు ఆవాసాలుగా మారుతున్నాయన్నారు. తక్షణమే అధికారులు స్పందించి



గ్రామంలో పారిశుధ్య పనులు చేపట్టాలని, రోడ్లపై నిలిచిన మురుగు నీటిని తొలగించాలని, సైడ్ డ్రైన్ లలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని శుభ్రం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ప్రసాద్, జానీమియా, నారాయణ, సామేలు, అన్నపూర్ణ, కృపావతి, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# తరం మారింది కదా అని తప్పుడు ప్రచారం చేస్తే తిప్పి కొడతాం

**-సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**

**నేలకొండపల్లి సెప్టెంబర్16 ప్రజావేదిక బ్యూరో**

తెలంగాణలో నైజాం దొరల దోపిడీకి వ్యతిరేకంగా భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో నాలుగువేల మంది ప్రాణాల త్యాగంతో పది లక్షల ఎకరాల భూమి పంచిన మహోద్యమ చరిత్రను వక్రీకరిస్తూ బిజెపి తప్పుడు ప్రచారం చేస్తే మారేది కాదు తెలంగాణ గడ్డ... అని ఇది కమ్యూనిస్టుల అడ్డా అని గుర్తుపెట్టుకోవాలని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు ఘాటుగా హెచ్చరించారు. మంగళవారం స్థానిక రావెళ్ల సత్యనారాయణ భవనంలో పార్టీ మండల జనరల్ బాడీ సమావేశం పగిడికత్తుల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొన్న తరం మొత్తం మారిపోయిందని నేటి కొత్త తరానికి తాము ఏమి చెప్పినా చెల్లుబాటు అవుతుందనే అహంకారంతో సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తూ తప్పుడు ప్రచారం చేస్తే ప్రజలందరినీ చైతన్యవంతం చేసి ఐక్యంగా తిప్పి కొడతామని అన్నారు. నాటి నైజాం దొరల దోపిడీకి, జమీందారులు జాగిర్దారులు, భూస్వాముల వెట్టిచాకిరికి వ్యతిరేకంగా బాంచన్ దొర నీ కాళ్లు మొక్కుతా అన్న మట్టి మనుషులే ఎర్రజెండాను ఎక్కుపెట్టి మట్టి కరిపించిన పోరుగడ్డ తెలంగాణ అని జనం మరువలేదనే విషయాన్ని బిజెపి గమనించాలన్నారు. దొరల దోపిడీకి వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన పోరాటాన్ని హిందూ ముస్లిం కొట్లాటగా చిత్రీకరిస్తే జనం ఎలా



నమ్ముతారని ఆయన ప్రశ్నించారు. నిత్యం కులం పేరుతో, మతం పేరుతో ప్రజల మధ్య చిచ్చు రేపుతూ రాజకీయ పబ్బం గడుపుకునే బిజెపికి వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం గురించి మాట్లాడే అర్హత కూడా లేదన్నారు. తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తిని వారసత్వంగా కొనసాగించే హక్కు, అధికారం కమ్యూనిస్టులకు మాత్రమే ఉందన్నారు. ప్రతి ఏటా వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల పేరుతో నాటి తెలంగాణ స్ఫూర్తిని రగిలించి ప్రజలను చైతన్యవంతం చేస్తున్నామన్నారు. నాటి పోరాట స్ఫూర్తితో పాలకుల దోపిడీకి వ్యతిరేకంగా నిత్యం ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహించడమే కమ్యూనిస్టుల కర్తవ్యం అన్నారు. వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సభ నేడు ఖమ్మంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సభకు ముఖ్య అతిథిగా పార్టీ జాతీయ కార్యదర్శి ఎంఏ బేబీ, పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు తదితరులు హాజరవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, ప్రజలు అభ్యుదయవాదులు, మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. తొలుత వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవ సభను పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అమరవీరుల చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, డివిజన్ కార్యదర్శి బండి రమేష్, జిల్లా నాయకులు షేక్ బషీరుద్దీన్, గుడవర్తి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కె.వి రామిరెడ్డి, ఏటుకూరి రామారావు, రచ్చ నరసింహారావు, భూక్య కృష్ణ, రాసాల కనకయ్య, మారుతి కొండలరావు, దేగల వెంకటేశ్వరరావు, దండా సూర్యనారాయణ, ఎడ్ల తిరుపతిరావు, ఎరదేశి నరసింహారావు, దుగ్గి నరసింహారావు, బొడ్డు మధు, రాసాల నవీన్, కూరపాటి ప్రసాద్, శివరామకృష్ణ, కొరదల సీతారాములు, దండ సైదులు, పోతనపోయిన పెరుమాళ్ళు, మారుతి సూర్యనారాయణ, గురజాల వెంకటేశ్వర్లు, పచ్చిపాల వెంకటేశ్వర్లు, కె.వి చారి, పెదపాక మల్లేశ్వరరావు, మారుతి గోవిందు, సామల మల్లికార్జునరావు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పోనుకుల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కూడా అభివృద్ధి చేసుకోవలి

**ఖమ్మం రూరల్ సెప్టెంబర్ 16 ప్రజా వేదిక బ్యూరో**

శ్రీ చైతన్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ %డ% రీసెర్చ్ (ఆటోనమస్)లో "సక్సెస్ స్కిల్స్ మూడు రోజుల ప్రత్యేక వర్క్ షాప్.

ఈ కార్యక్రమంలో కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా. సాయి గీతిక మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు కేవలం అకడమిక్ నాలెడ్జ్ మాత్రమే కాకుండా సాఫ్ట్ స్కిల్స్ (%ూశీట్ సాఇఅశ్రీశ్రీం%) లో కూడా అభివృద్ధి చేసుకోవడం అత్యంత అవసరం అని సాఫ్ట్ స్కిల్స్ అంటే కమ్యూనికేషన్, టీం వర్క్, లీడర్షిప్, టైమ్ మేనేజ్మెంట్, క్రిటికల్ థింకింగ్, ప్రాబ్లమ్ సాల్వింగ్ వంటి నైపుణ్యాలు. ఇవి విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి, భవిష్యత్ కేరీర్ కి కీలకమైనవిగా నిలుస్తాయి అని విద్యార్థులు సాంకేతిక జ్ఞానంతో పాటు సక్సెస్ స్కిల్స్, కమ్యూనికేషన్, లీడర్షిప్ వంటి నైపుణ్యాలను సాధించాలి అని ఇవి భవిష్యత్లో కెరీర్ ఎదుగుదలకు మార్గదర్శకంగా ఉంటాయి అని అన్నారు.కళాశాల చైర్మన్ శ్రీ మల్లెంపాటి శ్రీధర్ గారు మాట్లాడుతూ కంపెనీలు రిక్రూట్మెంట్ సమయంలో సాఫ్ట్ స్కిల్స్కు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నాయి అని వీటిని అభ్యాసనం చేసుకున్న విద్యార్థులు జాబ్ మార్కెట్లో మంచి అవకాశాలు పొందగలరు అని తెలిపారు.

కళాశాల డైరెక్టర్ శ్రీ విద్య గారు మాట్లాడుతూ మా విద్యార్థులకు సాఫ్ట్ స్కిల్స్పై







ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు మొదటి సంవత్సరం నుంచి ఏర్పాటు చేస్తున్నాం అని దీని ద్వారా వారు భవిష్యత్తులో పరిశ్రమలకు కావలసిన ఉత్తమ ప్రొఫెషనల్స్గా ఎదుగుతారు అని కంపెనీలో రిక్రూట్మెంట్ లో ఎంతో ఉపయోగ పడుతుంది అని తెలిపారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మి నారాయణ మాట్లాడుతూ మొదటి సంవత్సరం నుంచే సక్సెస్ స్కిల్స్ నేర్చుకోవడం ద్వారా విద్యార్థులు తమ లక్ష్యాలను సులభంగా సాధించగలర అని అన్నారు.

ప్రముఖ రిసోర్స్ పర్సన్ మరియు సైకలాజిస్ట్ మురళి, క్యామెల్ కంపెనీ లిమిటెడ్ గారు మాట్లాడుతూ సాఫ్ట్ స్కిల్స్ ఉన్న విద్యార్థులు ఇంటర్వ్యూల్లో, గ్రూప్ డిస్కషన్లలో ఆత్మవిశ్వాసంతో నిలబడగలరు. వారు టీమ్గా పనిచేసి సమస్యలను సృజనాత్మకంగా పరిష్కరించగలరు అని అన్నారు. విద్యార్థులకు ప్రేరణాత్మక లెక్చర్లు, గ్రూప్ డిస్కషన్లు, ప్రాక్టికల్ సెషన్లు నిర్వహించి, వ్యక్తిత్వ వికాసం, సమయ నిర్వహణ, టీమ్ వర్క్ వంటి అంశాలపై విద్యార్థులకు అవగహన ఉండాలని ఇలాంటి వర్క్షాప్ ద్వారా విద్యార్థులలో ఆత్మవిశ్వాసం పెంచడమే కాకుండా, భవిష్యత్లో ఉన్నత స్థాయిలో నిలవడానికి పునాదిగా ఉంటుంది అన్నారు.

ఈ కార్యక్రమంలో అకాడమిక్ డీన్ డాక్టర్ వి సుదర్శన్, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్,అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వైశాలి, పాలిటెక్నిక్ ఇన్చార్జి సిహెచ్ కృష్ణ ప్రసాద్, వివిధ విభాగాల అధిపతులు డాక్టర్ చిరంజీవి, డాక్టర్ ప్రణతి,డాక్టర్ జ్యోతి, శ్రీ కుమార్ పాల్గొన్నారు.

## ఆటో యూనియన్ అధ్యక్షుడు గా మాతంగి రత్నం



**నేలకొండపల్లి సెప్టెంబర్ 16 ప్రజావేదిక బ్యూరో :**

భైరవునిపల్లి అడ్డా ఆటోయూనియన్ అధ్యక్షుడు గా మాతంగి రత్నం ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రంలో మంగళవారం జరిగిన ఆటో యూనియన్ సమావేశంలో నూతన కార్యవర్గం ను ఎన్నుకున్నారు. కమిటి అధ్యక్షుడు గా మాతంగి రత్నం, ఉపాధ్యాక్షుడు గా అలవాల నరసింహారావు, కార్యదర్శి గా పోలంపల్లి గోపి, ప్రధాన కార్యదర్శి గా మాతంగి రాజేందర్, కోశాధికారిగా దున్న ప్రసాద్, గౌరవ సలహాదారుడు గోపి ఉపేందర్రావు లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడారు...ఆటో యూనియన్ సమస్యలను సాధించేందుక ఐక్యంగా ముందుకు సాగాలని సూచించారు. ప్రతీ ఆటో కార్మికుడు యూనియన్ నిబంధనలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆటో యూనియన్ -ప్రతినిధులు పాల్గొన్నారు.

## నేడు మంత్రి పర్యటన విజయవంతం చేయండి



**నేలకొండపల్లి సెప్టెంబర్ 16 ప్రజావేదిక బ్యూరో**

రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం మండలం లో పర్యటించనున్నారని కాంగ్రెస్ నాయకులు రావెళ్ల కృష్ణారావు తెలిపారు. మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు... మండలం లోని మోటాపురం లో సాయంత్రం 4.15 నిమిషాలకు అంతర్గత రహదారుల నిర్మాణం కు శంఖుస్థాపన చేయనున్నారు. 4.45. నిమిషాలకు రాజేశ్వరపురం అంతర్గత సీసీ రోడ్లు, 5.15 కు కొత్తకొత్తూరు లో సీసీ రోడ్ల కు శంకుస్థాపన, కల్యాణి లక్ష్మి చెక్కులను పంపిణీ చేయున్నారని తెలిపారు. భైరవునిపల్లి క్రాస్ రోడ్డు నుంచి బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. అనంతరం నేలకొండపల్లి లో సెంట్రల్ లైటింగ్ ను ప్రారంభిస్తారని తెలిపారు. కావునా అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ప్రభుత్వ సలహాదారుడిగా ఎన్ వీఎస్? రెడ్డి నియామకం



హైదరాబాద్: మెట్రో ఎండీగా సుదీర్ఘకాలం పనిచేసిన ఎన్?వీఎస్? రెడ్డిని ప్రభుత్వ సలహాదారుడిగా ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి నియమించారు. ఆయన స్థానంలో హెచ్ఎండీఏ కమిషనర్?గా పనిచేస్తున్న ఐఏఎస్? అధికారి సర్ఫరాజ్? అహ్మద్? కు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఎన్వీఎస్? రెడ్డి అర్బన్ ట్రాన్స్? పోర్ట్? సలహాదారుడిగా రెండు సంవత్సరాల పాటు బాధ్యతలు నిర్వర్తించనున్నారు. ఈ మేరకు మంగళవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఆదేశాలు జారీ చేశారు. ఎన్వీఎస్? రెడ్డి మెట్రో ఎండీగా సుదీర్ఘకాలంగా పనిచేస్తున్నారు. ఆయన ఎండీగా పదవీ కాలం ఈనెలాఖరుతో ముగియనుంది.

## 2కోట్ల నగదు, కోట్ల విలువైన ప్లాట్లు
## - ఏసీబీకి దొరికిన విద్యుత్‌శాఖ ఏడీఈ



**విద్యుత్‌శాఖ ఏడీఈ అంబేద్కర్ ఇళ్లలో కొనసాగుతున్న ఏసీబీ తనిఖీలు**
**అంబేద్కర్ ఇళ్లు, ఆయన బంధువులు, కుటుంబసభ్యుల ఇళ్లలో సోదాలు**
**మణికొండ, గచ్చిబౌలి, మాదాపూర్ సహా 15 చోట్ల ఏసీబీ సోదాలు**

అవినీతి నిరోధక శాఖ వలకు మంగళవారం భారీ తిమింగళం చిక్కింది. తెలంగాణ విద్యుత్ శాఖలో ఏడీఈ అంబేద్కర్ బంధువు సతీష్ నివాసంలో ఇంట్లో ఏసీబీ అధికారులు రూ.2 కోట్ల నగదును గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఏడీఈగా పనిచేస్తున్న అంబేద్కర్పై ఫిర్యాదులు రావడంతో ఏసీబీ అధికారులు సోదాలు చేస్తున్నారు. అంబేద్కర్ కొండాపూర్‌లోని మేఘన లేక్ వ్యూ అపార్ట్‌మెంట్‌లోని మూడో అంతస్తులో ఉంటున్నాడు. ఈయనపై అనేక అవినీతి ఆరోపణలున్నట్టు ఏసీబీ అధికారులు తెలిపారు. తమకు అందిన ఫిర్యాదులతో రంగంలోకి దిగిన ఏసీబీ కేసు నమోదు చేసి సోదాలు చేపట్టింది.

**వందల కోట్లు కూడబెట్టారని ఫిర్యాదులు :**

ఏడీఈ అంబేద్కర్ భారీగానే వందల కోట్ల ఆస్తులు కూడగట్టినట్లు ఏసీబీ అధికారులు భావిస్తున్నారు. ఇబ్రహీంబాగ్ ఏడీఈగా పనిచేస్తున్న అంబేద్కర్ నివాసంలో ఉదయం నుంచి ఏసీబీ సోదాలు కొనసాగుతున్నాయి. ప్రధానంగా అవినీతి, ఆదాయానికి మించిన ఆస్తుల ఆరోపణలపై ఈ సోదాలు చేస్తున్నట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. హైదరాబాద్, రంగారెడ్డి, నల్గొండ, మెదక్ జిల్లాల్లోని ఆయన బంధువులు, కుటుంబసభ్యులు, స్నేహితుల నివాసాల్లో మొత్తం 12 చోట్ల సోదాలు కొనసాగుతున్నాయని అధికారులు వెల్లడించారు.

**గచ్చిబౌలిలో ఖరీదైన భవనం :**

ఇప్పటివరకు హైదరాబాద్లో 3 ప్లాట్లు, గచ్చిబౌలిలో ఖరీదైన భవనం, సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్‌లో 10 ఎకరాల వ్యవసాయ భూమి, హైదరాబాద్ శివారులో వెయ్యి గజాల్లో వ్యవసాయ క్షేత్రం (ఫార్మ్హౌస్) గుర్తించినట్లు ఏసీబీ డీఎస్పీ ఆనంద్ తెలిపారు.

**రాత్రి వరకూ సోదాలు:** ఈ సోదాల్లో మరిన్ని ఆస్తులకు సంబంధించిన వివరాలు బయటపడే అవకాశం ఉందని ఏసీబీ అధికారులు చెప్పారు. ఏసీబీ అంబేద్కర్ ఇళ్లు, ఆయన బంధువులు, కుటుంబసభ్యుల ఇళ్లలో ముమ్మరంగా సోదాలు చేస్తోంది. ఈరోజు రాత్రి వరకు కొనసాగే అవకాశం ఉంది. అయితే విద్యుత్ శాఖలో అవినీతి అధికారి వ్యవహారం బట్టబయలు కావడంతో ఈ అంశం చర్చనీయాంశమైంది. అంబేద్కర్ ఆస్తులపై సోదాలు ముగిసిన అనంతరం మరిన్ని వివరాలు వెల్లడిస్తామని ఏసీబీ తెలిపింది.

## గ్రీస్ వెళ్లాలనుకుంటున్నారా...
## వీసా పొందే మార్గం ఇదిగో!



చూడచక్కని దీవులు, చారిత్రక కట్టడాలతో అలరారే గ్రీస్ దేశంలో విహరించాలని చాలామంది భారతీయులు కలలు కంటారు. అయితే, ఈ ప్రయాణానికి సన్నాహాలు చేసుకునే ముందు అత్యంత ముఖ్యమైన షెంజెన్ వీసా ప్రక్రియ గురించి తెలుసుకోవడం తప్పనిసరి. గ్రీస్ షెంజెన్ జోన్‌లో భాగం కావడంతో, భారత పౌరులు ఆ దేశంలో అడుగుపెట్టాలంటే ఈ వీసా ఉండాల్సిందే.సాధారణంగా పర్యాటకులు, వ్యాపార పర్యటనలకు వెళ్లేవారు, బంధువులను కలిసేవారు స్వల్పకాలిక (షార్ట్-స్టే) షెంజెన్ వీసా కోసం దరఖాస్తు చేసుకుంటారు. ఈ వీసా ద్వారా **180** రోజుల వ్యవధిలో గరిష్ఠంగా **90** రోజుల వరకు గ్రీస్‌తో పాటు ఇతర **26** షెంజెన్ దేశాల్లోనూ పర్యటించవచ్చు. వీసా దరఖాస్తు ఫీజు పెద్దలకు **80** యూరోలు (సుమారు రూ. **7200**), **6** నుంచి **12** ఏళ్ల పిల్లలకు **40** యూరోలు (సుమారు రూ. **3600**)గా ఉంది. ఆరేళ్లలోపు పిల్లలకు ఫీజు లేదు. వీటికి అదనంగా వీఎఫ్ఎస్ గ్లోబల్ సర్వీస్ ఛార్జీలు వర్తిస్తాయి.

వీసా కోసం దరఖాస్తు చేసుకునే ప్రక్రియ చాలా సులభం. ముందుగా వీఎఫ్ఎస్ గ్లోబల్ అధికారిక వెబ్‌సైట్‌లో అప్లికేషన్ ఫారం నింపి, సమీపంలోని వీఎఫ్ఎస్ కేంద్రంలో అపాయింట్‌మెంట్ తీసుకోవాలి. అక్కడ బయోమెట్రిక్స్ (వేలిముద్రలు, ఫోటో) సమర్పించాల్సి ఉంటుంది. దరఖాస్తుతో పాటు కనీసం ఆరు నెలల వ్యాలిడిటీ ఉన్న పాస్‌పోర్ట్, ఇటీవలి పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు, విమాన టికెట్లు, హోటల్ బుకింగ్ వివరాలు, ప్రయాణ ప్రణాళిక, కనీసం **30,000** యూరోల కవరేజీతో కూడిన ట్రావెల్ ఇన్సూరెన్స్, గత మూడు నెలల బ్యాంకు స్టేట్‌మెంట్ల వంటి ఆర్థిక ఆధారాలను జతచేయాలి. సాధారణంగా వీసా ప్రాసెసింగ్‌కు **15** నుంచి **20** పనిదినాలు పడుతుంది. అయితే పండుగలు, సెలవుల సమయంలో మరింత ఆలస్యం కావొచ్చు. కాబట్టి, ప్రయాణానికి కనీసం నాలుగు వారాల ముందే దరఖాస్తు చేసుకోవడం మంచిది. ఈ వీసా కేవలం పర్యాటక, వ్యాపార ప్రయోజనాల కోసం మాత్రమేనని, దీనిపై ఉద్యోగం చేయడానికి అనుమతి ఉండదని దరఖాస్తుదారులు గమనించాలి. అవసరమైన పత్రాలతో సకాలంలో దరఖాస్తు చేసుకుంటే ఎలాంటి ఇబ్బందులు లేకుండా గ్రీస్ పర్యటనను ఆస్వాదించవచ్చు.

# ప్రైవేట్ స్కూళ్లలో ఫీజులు ఎక్కువ..
# టీచర్లకు జీతాలు తక్కువ

**ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులు తగ్గించి పేద విద్యార్థులను ఆదుకోవాలి**
**టీచర్లకు వారి శ్రమకు తగిన వేతనాలివ్వాలి**



జడ్చర్ల ప్రజా వేదిక బ్యూరో
ప్రతినిధి సెప్టెంబర్ 16:

ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థుల నుంచి వసూలు చేసే ఫీజులు ఎక్కువగా ఉంటాయని, అయితే ఆ పాఠశాలల్లో పని చేసే టీచర్లకు మాత్రం జీతాలు చాలా తక్కువగా ఉంటాయని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ప్రైవేటు టీచర్ల సమస్యల పరిష్కారానికి తాను కృషి చేస్తానని వారి సమస్యలను అసెంబ్లీలో కూడా ప్రస్తావిస్తానని హామీ ఇచ్చారు. మార్కులు తక్కువ ఉంటే ఎవరు సిఫార్సు చేసినా ట్రిపుల్ ఐటీలో సీట్లు రావని, అందుకే విద్యార్థులు కష్టపడి చదివి మార్కులు తెచ్చుకోవడం ద్వారా ట్రిపుల్ ఐటీని సద్వినియోగం చేసుకోవాలని హితవు చెప్పారు. మంగళవారం జడ్చర్ల కేంద్రంలోని చంద్ర గార్డెన్ లో నిర్వహించిన ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులకు %జీ=ాహీూ% అవార్డు ప్రదానోత్సవ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై, ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు ప్రదానం చేశారు.ఈ సందర్భంగానే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ,"గురువే గోవిందుడు %-% ఉపాధ్యాయుడే భవిష్యత్తుకు మార్గదర్శి. ఒక వైద్యుడు ఒక్క రోగిని కాపాడతాడు, ఒక ఇంజనీరు ఒక్క ప్రాజెక్టు నిర్మిస్తాడు కానీ ఉపాధ్యాయుడు ఒక తరాన్ని తీర్చిదిద్దుతాడని" కితాబిచ్చారు. టీచర్లు అందిస్తున్న జ్ఞానం వల్లే సమాజం అభివృద్ధి దిశగా సాగుతోందని చెప్పారు. నేటి పిల్లలు భావి భారత పౌరులుగా ఎదగడానికి కారణం గురువులు మాత్రమేనని పేర్కొన్నారు. టీచర్లు ఏడాదిలో **365** రోజులు కూడా పని చేస్తారన్నారు. ఉపాధ్యాయ వృత్తి అంటే కేవలం ఉద్యోగం కాదని, అది ఒక త్యాగం, ఒక సేవ అని నిస్వార్థంగా సమాజం కోసం, విద్యార్థుల కోసం టీచర్లు అందిస్తున్న సేవకు ఈ అవార్డులు ఒక గుర్తింపు అని చెప్పారు. విద్యా ప్రమాణాలు మెరుగుపడటంలో ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయుల పాత్ర కూడా అపారమైనదనీ అభిప్రాయపడ్డారు. జడ్చర్ల నియోజకవర్గంలో విద్యా ప్రమాణాలు మరింత పెంచడానికి తాను, తన వంతుగా కృషి చేస్తానని పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధి చేస్తానని, డిజిటల్ ఎద్యుకేషన్ను అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేయడానికి కృషి చేస్తానన్నారు. జడ్చర్ల నియోజకవర్గంలోని అన్ని ప్రైవేటు పాఠశాలలో యజమాన్యాలు పేద విద్యార్థులకు ఫీజులను తగ్గించి అందరూ చదువుకొనేందుకు అవకాశం ఇవ్వాలని అనిరుధ్ రెడ్డి కోరారు. అధిక ఫీజులతో పేద విద్యార్థులు ఇబ్బందులకు గురికాకుండా చూడాలని సూచించారు. అదేవిధంగా ప్రైవేట్ పాఠశాలల్లో బోధిస్తున్న ఉపాధ్యాయులకు వేతనాలను పెంచి వారిని ఆదుకోవాలని కోరారు. ప్రైవేట్ పాఠశాల అసోసియేషన్ సమస్యలకు సంబంధించి వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో అవకాశం వస్తే మాట్లాడుతానని తెలిపారు. విద్యార్థులు పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలను సాధిస్తే జడ్చర్ల సమీపంలో ఉన్న త్రిబుల్ ఐటీ పాఠశాలలో చదువుకునే అవకాశం కలుగుతుందని చెప్పారు. కటాఫ్ కంటే తక్కువ మార్కులు వచ్చినప్పుడు ఎమ్మెల్యే కాదు కదా సీఎం చెప్పినా ట్రిపుల్ ఐటీలో సీటు రాదని, అందుకే విద్యార్థులు కష్టపడి చదువుకోవడం ద్వారా ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించాలని హితవు పలికారు. రాబోయే దసరా నవరాత్రి ఉత్సవాలను అందరితో కలిసి ఘనంగా నిర్వహించుకోవడానికి ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని, దీనికి సంబంధించిన వివరాలను త్వరలోనే వెల్లడిస్తానని చెప్పారు. కాగా ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోనేటి పుష్పలత, మార్కెట్ చైర్ పర్సన్ తంగేళ్ల జ్యోతి, స్థానిక కౌన్సిలర్ లు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 19 న చలో
# ఇందిరాపార్క్ లంబాడీల ఆత్మగౌరవ సభ

ప్రజా వేదిక బ్యూరో
ప్రతినిధి సెప్టెంబర్ 16:



లంబాడి హక్కుల పోరాట సమితి జాతీయ కమిటీ మరియు రాష్ట్ర అధ్యక్షుడు రాంబాల్ నాయక్ గారి ఆదేశాల మేరకు సెప్టెంబర్ 19 ఇందిరా పార్కులో హైదరాబాద్ లో జరిగే లంబాడీల ఆత్మగౌరవ సభ విజయవంతం కోసం ప్రతి ఒక్కరు రావాలని లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు భూక్యా రాజు నాయక్ పోస్టర్ ఆవిష్కరణ చేశారు .

లంబాడీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తే సహించం! లంబాడీలు రాజ్యాంగబద్ధంగా ఎస్టీలుగా గుర్తించబడ్డారు! లిలంబాడీల ఆత్మగౌరవ సభ కు వేలాదిగా తరలి రావాలని లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు భూక్యా రాజు నాయక్ అన్నారు....

లంబాడీలు రాజ్యాంగబద్ధంగా ఎస్టీలుగా గుర్తించబడ్డారు!

లంబాడీల ఆత్మగౌరవ సభ కు వేలాదిగా తరలి రావాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు మూడవత్ రాంబల్ నాయక్ పిలుపు!ఎస్టీ నుండి లంబాడీలను తొలిగించడం ఎవడి తరం కాదు.!బ్రిటీష్,నిజాం కాలంలోనే లంబాడీలు ఎస్టీలుగా గుర్తించబడ్డారని చరిత్ర స్పష్టం చేస్తుంది!

సెప్టెంబర్ 19 ఇందిరాపార్క్ హైదరాబాద్ లో లంబాడీల ఆత్మగౌరవ వేదిక ఆధ్వర్యంలో నిర్వహించే లంబాడీల ఆత్మగౌరవ సభ ను జయప్రదం చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మూడవత్ రాంబల్ నాయక్ పిలుపు మేరకు జనాలు అధిక సంఖ్యలో పాల్గొని విజవంతం చెయ్యాలని భూక్యా రాజు నాయక్ కోరారు ఈ కార్యక్రమంలో భూక్య వెంకటేశ్ నాయక్ భూక్య నరేష్ నాయక్ హార్దిక్ నాయక్ భావిక్ నాయక్ కృష్ణ నాయక్ నాగు నాయక్ బాబు మహేష్ తదితరులు పాల్గొన్నారు.